APTEL/2008/28200

## తుమ్మల సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన ఖమ్మం మేయర్, ఇద్దరు కార్పొరేటర్లు

ఖమ్మం : పార్లమెంట్ ఎన్నికల సమీపిస్తున్న వేళ బీఆర్ఎస్ పార్టీకి దెబ్బ మీద దెబ్బ తగులుతూనే ఉంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి బీఆర్ఎస్ పార్టీ నుండి వలసలు పెరుగుతూనే వస్తున్నాయి. అయితే ఖమ్మం నగరపాలక సంస్థ మేయర్ పునుకోలు నీరజ ఆమె భర్త బ్రహ్మం లు మొదటి నుండి రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరావు అనుచరులు కావడంతో కాంగ్రెస్ పార్టీ లో చేరడం ఖాయమని రాజ్ న్యూస్ ముందుగానే చెప్పింది. అయితే పార్టీ మారడం వల్ల తమకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తుతాయో అన్న నేపథ్యంలో పార్టీ మార్పు కొంతకాలం దూరం పెట్టినప్పటికీ శుక్రవారం మేయర్ ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయంలో రాష్ట్ర మంత్రి తుమ్మల సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. అంతేకాక 11వ డివిజన్ కార్పొరేటర్ సరిపుడి రమాదేవి, సతీష్ లు,13వ డివిజన్ కార్పొరేటర్ కొత్తపల్లి నీరజ లు పార్టీ కండువాలు కప్పుకున్నారు


# తెలంగాణ ఫోకస్

తెలుగు దినపత్రిక

ప్రజల తెలంగాణ ప్రతిబింబం


## ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలి

సంగారెడ్డి : సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గంలోని జీయంఆర్ ఫంక్షన్ హల్ లో మెదక్ పార్లమెంట్ ఎన్నికల బూత్ కమిటీ సమావేశం జరగింది. మెదక్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి పి.వెంకట్రామిరెడ్డి, మాజీ ప్రోటెం స్పీకర్ భూపాల్ రెడ్డి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి , బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు హజరయ్యారు. ఎంపి అభ్యర్థి వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ బిఅర్ ఎస్ గెలుపుకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలి. కార్యకర్తల ఆదరణతోనే తనకు ఎంపి అభ్యర్థి గా పోటీ చేసేందుకు అవకాశం కలిగింది. ఓ ఉన్నత స్థాయి అధికారిగా 11 సంవత్సరాల అనుభవంతో నాయకులతో మంచి సంబంధాలు ఉన్నాయి. ప్రజల గుండెల్లో ఉండేవిధంగా అన్ని ప్రభుత్వాల్లో పని చేసిన అనుభవం తనకు ఉంది. భగవంతుడు నాకు ఉన్నత విద్య, ఓపిక అనుభవం ఇచ్చారు.

సంపుటి: 16 సంచిక : 08 కరీంనగర్ శనివారం, మే 04, 2024 ఎడిటర్ : బోనగిరి నర్సింగ్ పేజీలు : 8 రూ. 2 రూపాయిలు

## పొట్ట నింపని 'పద్మశ్రీ'..

### రోజువారీ కూలీగా కిన్నెర మొగిలయ్య.



తన గాన ప్రతిభకు గుర్తింపుగా ప్రశంసలు, పురస్కారాలు కూడా వచ్చాయి. మరీ ముఖ్యంగా భారత ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రదానం చేసే పద్మశ్రీ అవార్డును ఇచ్చి ఆయనను సత్కరించింది. దీంతో తన కష్టాలు ఇక మాయమైపోయినట్టే ననుకున్నారు. కానీ ఆ ప్రతిష్ఠాత్మక పద్మశ్రీ కనీసం తన పొట్ట కూడా నింపలేదు. దిక్కుతోచని పరిస్థితుల్లో పూట గడవడం కోసం రోజువారీ కూలీగా మారాల్సి వచ్చింది. పొట్ట కూటి కోసం పాటలు పాడుకుంటూ ఊరూరా తిరిగారాయన. తనకు మాత్రమే సాధ్యమైన కిన్నెర వాయిద్యంతో సంగీత ప్రియులను అలరించారు. తన పాటలను మెచ్చిన సినీ పరిశ్రమ సైతం తనను అక్కున చేర్చుకుంది. పవన్ కల్యాణ్ 'భీమ్లా నాయక్' సినిమాలోనూ తన పాట వినిపించింది. మెప్పించింది. తన గాన ప్రతిభకు గుర్తింపుగా ప్రశంసలు, పురస్కారాలు కూడా వచ్చాయి. మరీ ముఖ్యంగా భారత ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రదానం చేసే పద్మశ్రీ అవార్డును ఇచ్చి ఆయనను సత్కరించింది. దీంతో తన కష్టాలు ఇక మాయమైపోయినట్టేనకున్నారు. కానీ ఆ ప్రతిష్ఠాత్మక పద్మశ్రీ కనీసం తన పొట్ట కూడా నింపలేదు.

# రిజర్వేషన్ల అంశం కాంగ్రెస్‌కు కలిసొచ్చేనా?

## గెలుపుపై సీఎం రేవంత్ వ్యూహం ఇదేనా



భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను రద్దు చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న ఆరోపణలు కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల్లో లాభం చేకూర్చుతుందా? ప్రజల నుంచి సానుకూల స్పందన వస్తోందా? ఈ అంశం కాంగ్రెస్ పార్టీకి కలిసొస్తుందా? ఈ ప్రశ్నలకు కాంగ్రెస్ పార్టీ వర్గాలు అవుననే సమాధానం ఇస్తున్నాయి. ఈ ఎన్నికల్లో 400 పైగా సీట్లు సాధించాలని బీజేపీ లక్ష్యం విధించుకోవడం వెనుక ఒక కుట్ర దాగి ఉందని, రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఇటీవల ముఖ్యమంత్రి సంచలన ఆరోపణ చేశారు. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను రద్దు చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న ఆరోపణలు కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల్లో లాభం చేకూర్చుతుందా? ప్రజల నుంచి సానుకూల స్పందన వస్తోందా? ఈ అంశం కాంగ్రెస్ పార్టీకి కలిసొస్తుందా? ఈ ప్రశ్నలకు కాంగ్రెస్ పార్టీ వర్గాలు అవుననే సమాధానం ఇస్తున్నాయి. ఈ ఎన్నికల్లో 400 పైగా సీట్లు సాధించాలని బీజేపీ లక్ష్యం విధించుకోవడం వెనుక ఒక కుట్ర దాగి ఉందని, రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఇటీవల ముఖ్యమంత్రి సంచలన ఆరోపణ చేశారు. దానికి ప్రధాని మోదీతో పాటు బీజేపీ అగ్రనాయకులు అమిత్ షా, జేపీ నడ్డా కూడా సమాధానం ఇచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. తాము రిజర్వేషన్లను రద్దు చేయబోమని బీజేపీ నేతలే కాకుండా రిజర్వేషన్లు ఉండాలని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ప్రకటన చేశారు. అయితే, రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ చేస్తున్న కుట్రలకు సంబంధించి తన వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయంటూ సీఎం రేవంత్ రెడ్డి మీడియా ముందుకు వచ్చి సుదీర్ఘంగా వివరించారు. భారత దేశానికి స్వతంత్రం వచ్చిన 50 ఏళ్ళ సందర్భంగా రాజ్యాంగంలో అవసరమైన మార్పులు చేయుటకు సిఫారసులు చేయడం కోసం అప్పటి వాజ్ పేయ్ ప్రభుత్వం 2000లో జస్టిస్ వెంకటాచలయ్య కమిషన్?ను నియమించిందని, ఆ కమిషన్ 2002లో నివేదిక సమర్పించిందని, ఆ నివేదికను ఉపయోగించుకొని ఇప్పుడు బీజేపీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను రద్దు చేయాలని కుట్ర చేస్తున్నదని వివరించారు. అయితే, తాను లేవనెత్తిన అంశంపై ప్రజల నుంచి స్పందన ఎలా ఉందని ముఖ్యమంత్రి ఆరా తీసినట్లు సమాచారం. ఇంటెలిజెన్స్ వర్గాల నుంచి ప్రజా స్పందనపై నివేదిక కోరినట్లు తెలిసింది. ప్రజలు సానుకూలంగా స్పందిస్తున్నారని, ప్రజల్లో ఈ అంశంపై విస్తృతంగా చర్చ జరుగుతోందని నిఘా వర్గాలు నివేదిక ఇచ్చినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. దాంతో అప్పటి నుంచి సీఎం ప్రతీ సభలో పదేపదే రిజర్వేషన్ల రద్దు అంశాన్ని ప్రస్తావిస్తున్నారు. మిగితా అన్ని విషయాల కంటే ఈ అంశాన్నే ఎక్కువగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం రేవంత్ నిర్ణయించుకున్నట్లు తెలిసింది. మరోవైపు, ఎన్నికల ప్రచార సరళిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. క్షేత్ర స్థాయి నుంచి వస్తున్న నివేదికలను ప్రతి రోజూ ఉదయం అధ్యయనం చేసి నాయకులతో చర్చిస్తున్నారు. ప్రచారంలో ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే సంబంధిత నియోజకవర్గ అభ్యర్థి, ఇన్ చార్జిలకు సరిదిద్దుకోడానికి సలహాలు, సూచనలు ఇస్తున్నారు. అభ్యర్థులను ప్రకటించిన తర్వత కాంగ్రెస్ పార్టీ 3 అంతర్గత సర్వేలను చేయించినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. అత్యధిక సీట్లలో కాంగ్రెస్ పార్టీ ముందంజలో ఉండగా.. దాదాపు 10 సీట్లలో బీఆర్ఎస్ రెండో స్థానంలో ఉందని ఆ సర్వే నివేదిక చెబుతున్నట్టు తెలుస్తోంది. బీజేపీ ప్రభావం పెద్దగా లేని ఖమ్మం, నల్గొండ, మహబూబాబాద్ వంటి నియోజకవర్గాల్లో మాత్రమే బీఆర్ఎస్ రెండో స్థానంలో ఉందని ఆ సర్వే నివేదిక చెబుతున్నాయి.

# భయపడొద్దు, పారిపోవద్దు

## రాహుల్ నామినేషన్‌పై మోదీ



దుర్గాపూర్: రాయబరేలి నుంచి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ అభ్యర్థిత్వం ఖరారు కావడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తొలిసారి స్పందించారు. అమేథీలో పోటీకి బయపడే ఆయన రాయబరేలి వైపు పరిగెత్తుతున్నారని వ్యాఖ్యానించారు. "ఎన్నికల్లో పాటీ చేయడానికి ఆ పార్టీ (కాంగ్రెస్) ప్రముఖ నేతలు భయపడుతున్నారని, ఆమె (సోనియాగాంధీ) పోటీకి దూరంగా వెళుతున్నారని పార్లమెంటులో అప్పుడే చెప్పాను. ఆమె రాజస్థాన్ వెళ్లి అక్కడ నుంచి రాజ్యసభకు వచ్చారు. షెహజాదా (రాహుల్) వయనాడ్ సీటు కోల్పోనున్నారని, వయనాడ్‌లో పోలింగ్ పూర్తి కాగానే, ఆయన మరో సీటు వెతుక్కుంటారని జోస్యం చెప్పాను. అమేథీలో పోటీకి భయపడుతున్నందనే రాయబరేలి పారిపోతున్నారని చెప్పాను. ఎవరూ భయపడవద్దని వాళ్లు (కాంగ్రెస్) చెబుతుంటారు. భయపడ వద్దు, పారిపోవద్దు అని ఇవాళ వారికి నేను చెబుతున్నాను" అని పశ్చిమబెంగాల్ లోని బర్దమాన్‌లో శుక్రవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతూ మోదీ అన్నారు. అమేథీ, రాయబరేలి నుంచి కాంగ్రెస్ అభ్యర్థులుగా ఎవరు బరిలోకి దిగుతారనే సస్పెన్స్‌కు ఆ ఆపార్టీ శుక్రవారంనాడు తెరదించింది. రాయబరేలి అభ్యర్థిగా రాహుల్‌ను, అమేథి అభ్యర్థిగా గాంధీ కుటుంబం సన్నిహితుడు కిషోరి లాల్ శర్మ పేరును ప్రకటించింది. ఆ వెంటనే రాయబరేలి నుంచి రాహుల్ నామినేషన్ వేశారు. సోనియాగాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా, రాబర్ట్ వాద్రా సమక్షంలో మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో రాహుల్ నామినేషన్ వేశారు. రాహుల్‌కు చారిత్రాత్మకంగా, భావోద్వేగాల పరంగా అమేథీ కంటే రాయబరేలి సురక్షిత నియోజకవర్గంగా పార్టీ అధిష్ఠానం సుదీర్ఘ మంతనాల అనంతరం తుది నిర్ణయానికి వచ్చింది. సోనియాగాంధీ సైతం ఇటీవల తన ఫేర్‌ఫెల్ మెసేజ్‌లో, సుదీర్ఘ కాలం రాయబరేలి నియోజకవర్గం తనతోనే ఉందని, తన కుటుంబానికి ప్రజలు వెన్నుదన్నుగా నిలిచారని కృతజ్ఞతలు తెలిపారు. వయోభారం, ఆరోగ్య సమస్యల కారణంగా తాను ఎన్నికల్లో పోటీ చేయడం లేదన్నారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దండె విఠల్ ఎన్నిక చెల్లదంటూ హైకోర్టు తీర్పు



బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దండె విఠల్ ఎన్నిక చెల్లదంటూ హైకోర్టు తీర్పు వెల్లడించింది. దండె విఠల్ ఎమ్మెల్సీ ఎన్నికను రద్దు చేసింది. దండె విఠల్‌కు 50 వేల రూపాయల జరిమానా విధించింది. కాంగ్రెస్ నేత పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు ఈ మేరకు ఇవాళ తీర్పు చెప్పింది. ఆదిలాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా 2022లో దండె విఠల్ ఎన్నికయ్యారు. అయితే, ఫోర్జరీ సంతకాలతో తన పేరిట నామినేషన్ ఉపసంహరణ పత్రాలు సమర్పించారని రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. తాను నామినేషన్ ను ఉపసంహరించుకోలేదని చెప్పారు. ఎమ్మెల్సీ దండె విఠల్ ఎన్నిక వివాదంపై హైకోర్టులో సుదీర్ఘంగా వాదనలు కొనసాగాయి. రాజేశ్వర్‌రెడ్డి నామినేషన్ ఉపసంహరణ పేపర్లను కేంద్ర ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీకి పంపారు. చివరకు అందులోని సంతకాలు నకిలీవని తేలింది. దండె విఠల్ ఎన్నిక చెల్లదని ప్రకటించాలని హైకోర్టును రాజేశ్వర్‌రెడ్డి మొదటి నుంచి కోరుతున్నారు. ఇవాళ ఆయనకు అనుకూలంగా తీర్పు వచ్చింది.

### సుప్రీంకోర్టులో సవాల్ చేస్తా: విఠల్

తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై విఠల్ స్పందిస్తూ.. ఈ తీర్పుని సుప్రీంకోర్టులో సవాల్ చేస్తానని తెలిపారు. ఇతర పార్టీ అభ్యర్థి నామినేషన్ ఉపసంహరణ ప్రక్రియ సరిగ్గా జరగలేదన్న కారణంతోనే ఈ తీర్పు వచ్చిందన్నారు.

## సీఎం రేవంత్‌కు సవాల్ విసిరిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



తెలంగాణ గడ్డ మీద సవాళ్ల రాజకీయం నడుస్తోంది. సీఎం రేవంత్‌కు తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సవాల్ విసిరారు. బీజేపీ చేసిన అభివృద్ధిపై సీఎం రేవంత్‌కు మాట్లాడే దమ్ము, ధైర్యం ఉందా అని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. బీజేపీ చేసిన అభివృద్ధిపై చర్చకు తాను సిద్ధం అన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న దశాబ్దం పాటు ఎంత డబ్బులు ఖర్చు పెట్టారు, ఏ విధమైన పథకాలు తీసుకొచ్చారు, తెలంగాణకు ఏమిచ్చారో చెప్పాలన్నారు. తెలంగాణ గడ్డ మీద సవాళ్ల రాజకీయం నడుస్తోంది. సీఎం రేవంత్‌కు తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సవాల్ విసిరారు. బీజేపీ చేసిన అభివృద్ధిపై సీఎం రేవంత్‌కు మాట్లాడే దమ్ము, ధైర్యం ఉందా అని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. బీజేపీ చేసిన అభివృద్ధిపై చర్చకు తాను సిద్ధం అన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న దశాబ్దం పాటు ఎంత డబ్బులు ఖర్చు పెట్టారు, ఏ విధమైన పథకాలు తీసుకొచ్చారు, తెలంగాణకు ఏమిచ్చారో చెప్పాలన్నారు. బీజేపీ అధికారంలోకివచ్చి మోదీ ప్రధాని కాగానే ఈ దశాబ్దకాలంలో తెలంగాణ ఎలా అభివృద్ధి చేశామో బహిరంగ చర్చకు తాను సిద్ధమన్నారు. అది రోడ్ల అభివృద్ధి, రైల్వే నెట్వర్క్, రైతుల అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇలా ఏ విషయంలోనైనా కాంగ్రెస్ హయాంలో తెలంగాణకు ఏమి వచ్చింది.. బీజేపీ హయాంలో ఏమి చేశామో చూపించేందుకు సిద్ధం అన్నారు. సీఎం రేవంత్ సిద్ధమా అని కిషన్‌రెడ్డి ఛాలెంజ్ విసిరారు. ఈరోజు కాంగ్రెస్ హస్తం గుర్తు మార్చేసి గాడిద గుడ్డు గుర్తు పెట్టుకున్నట్టు ఉందని ఆయన ఎద్దేవా చేశారు. లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ తన గుర్తును మార్చుకుందేమో.. గాడిద గుడ్డును ఎన్నికల గుర్తుగా పెట్టుకుందేమో అని తెలంగాణ ప్రజలు అనుకుంటున్నారని సెటైర్లు వేశారు.

# చెస్, రాజకీయాల్లో రాహుల్ నిష్ణాతుడు : కాంగ్రెస్



న్యూఢిల్లీ: అమేథీ నుంచి రాయబరేలికి రాహుల్ గాంధీ పారిపోయారంటూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో సహా పలువురు బీజేపీ నేతలు చేస్తున్న విమర్శలను కాంగ్రెస్ పార్టీ కొట్టివేసింది. చెస్, రాజకీయాల్లో నిష్ణాతుడైన ఆటగాడుగా రాయబేరిలి నుంచి పోటీ చేయాలని రాహుల్ తీసుకున్న నిర్ణయం బాగా ఆలోచించి తీసుకున్నట్టు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి, కమ్యూనికేషన్ ఇన్‌చార్జ్ జైరామ్ రమేష్ చెప్పారు. "ఆయన రాజకీయాలు, చెస్‌లో అనుభవజ్ఞుడైన ఆటగాడైన విషయం గుర్తుంచుకోండి. విస్తృత సంప్రదింపుల అనంతరం పార్టీ విస్తృత వ్యూహంలో భాగంగా ఒక నిర్ణయం తీసుకుంది" అని జైరామ్ రమేష్ తెలిపారు. రాయబరేలి నియోజకవర్గానికి ఇందిరాగాంధీ, సోనియాగాంధీ ప్రాతినిధ్యం వహించారని, అదేమీ వారసత్వం కాదని, అది బాధ్యత అని, విద్యుక్త ధర్మమని జైరామ్ రమేష్ తెలిపారు. గాంధీ కుటుంబం విషయానికి వస్తే అమేథీ-రాయబరేలికి మాత్రమే ఆ కుటుంబానికి పరిమితం కాదన్నారు. ఉత్తరాది నుంచి దక్షిణాది వరకూ యావద్దేశంపై గాంధీ కుటుంబానికి గట్టి పట్టు ఉందని చెప్పారు. రాహుల్ గాంధీ ఉత్తరప్రదేశ్ నుంచి మూడు సార్లు, కేరళ నుంచి ఒకసారి ఎంపీగా ప్రాతినిధ్యం వహించారనీ, వింధ్యాస్ (%ఎఱఅఅస్త్రఖుం%) దిగువన సింగిల్ సీటు నుంచి పోటీకి ప్రధానమంత్రి ఎందుకు ధైర్యం చేయలేకపోతున్నారని ఆయన ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల సుదీర్ఘ పోరాటంలో మరిన్ని పావులు కూడా కదపనున్నట్టు కాంగ్రెస్ పార్టీ సంకేతాలిచ్చింది. దీనికి ముందు రాహుల్ గాంధీ రాయబరేలి అభ్యర్థిత్వంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. కాంగ్రెస్ అగ్రనేతలు ఓటమి భయంతో పోటీకి దూరంగా ఉండబోతున్నారని పార్లమెంటులో ఆనాడే చెప్పానని అన్నారు. అమేథీ నుంచి పోటీకి బయటకి రాయబరేలికి రాహుల్ పారిపోతున్నాడని కూడా చెప్పానని అన్నారు. అందరినీ భయపడద్దని చెప్పే ఆ పార్టీకి ఇప్పుడు తాను భయపడొద్దు. పారిపోవద్దు. అని చెప్పదలచుకున్నానని వ్యాఖ్యానించారు. అమేథీ నియోజకవర్గం బీబేపీ అభ్యర్థి, కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ సైతం రాహుల్ రాయబేరిలి నుంచి పోటీకి దిగడంపై వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. రాయబరేలి నుంచి రాహుల్ ఎన్నికల బరిలోకి దిగడం అమేథీ ప్రజల విజయమని అన్నారు. అమేథీలో ఆయనకు ఓటమి తప్పదని కాంగ్రెస్ పార్టీ ముందే ఒప్పుకున్నట్టు అయిందని చెప్పారు.

# దేశంలో డబుల్ ఏ ట్యాక్స్.. ప్రధాని మోదీ విమర్శలకు మంత్రి కోమటిరెడ్డి కౌంటర్



ప్రధానమంత్రి అండ్ 5 ఎడిటర్స్ టీవీ9 ప్రోగ్రాంలో తెలంగాణ ప్రభుత్వంపై ప్రధాని మోదీ సంచలన ఆరోపణలు చేశారు. అవినీతి విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు గోల్డ్, సిల్వర్ మెడల్స్ వస్తాయన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తనను బడే భాయ్ అంటున్నారన్న మోదీ.. పెద్దల నుంచి మంచి విషయాలు నేర్చుకోవాల్సి ఉంటుందన్నారు. కాంగ్రెస్ సర్కారు తెలంగాణలో డబులార్ ట్యాక్స్ వసూలు చేస్తోందని ఆరోపించారు. ప్రధానమంత్రి అండ్ 5 ఎడిటర్స్ టీవీ9 ప్రోగ్రాంలో తెలంగాణ ప్రభుత్వంపై ప్రధాని మోదీ సంచలన ఆరోపణలు చేశారు. అవినీతి విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు గోల్డ్, సిల్వర్ మెడల్స్ వస్తాయన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తనను బడే భాయ్ అంటున్నారన్న మోదీ.. పెద్దల నుంచి మంచి విషయాలు నేర్చుకోవాల్సి ఉంటుందన్నారు. కాంగ్రెస్ సర్కారు తెలంగాణలో డబులార్ ట్యాక్స్ వసూలు చేస్తోందని ఆరోపించారు. ప్రధాన మంత్రి అండ్ 5 ఎడిటర్స్ టీవీ9 ప్రోగ్రాంలో మోదీ వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. రాష్ట్రంలో డబులార్ ట్యాక్స్ లేదని.. ఈ విషయంలో మోదీ మాటల్లో నిజం లేదన్నారు. కాంగ్రెస్ సర్కారు తెలంగాణ రాష్ట్రంలో నిజాయితీ పాలన అందిస్తోందన్నారు. దేశంలో అదానీ, అంబానీ కోసం డబుల్ ఏ ట్యాక్స్ నడుస్తోందని ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ అత్యధిక సీట్లు గెలుచుకోబోతోందని.. అందుకే మోదీ ఈ రకంగా మాట్లాడారని ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల్లో రెండో స్థానం కోసం బీజేపీ, బీఆర్ఎస్ పోటీపడుతున్నాయని అన్నారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీలకు తావు ఉండదని అన్నారు.

# ఇచ్చిన హామీలు నెరవేర్చలేకనే రేవంత్ రెడ్డి రిజర్వేషన్ల అంశాన్ని తెరపైకి తీసుకువచ్చారు



కంటోన్మెంట్ మే 3, తెలంగాణ నుండి ఫోకస్ : భారతీయ జనతాపార్టీ మిగిలిన పార్టీలన్నింటి కంటే ముందుగా అభ్యర్థులను ప్రకటించింది. ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతోంది. అమిత్‌షా తెలంగాణ ప్రచారానికి వచ్చినప్పుడు 12 సీట్లలో గెలుస్తున్నామని సర్వేల ద్వారా తెలిసిందని చెప్పారు. ప్రధాని మోదీ మల్కాజ్‌గిరిలో రోడ్‌షో ర్యాలీని చూసి మంత్రముగ్దులయిపోయారు. మల్కాజ్‌గిరి ప్రజల ఆదరాభిమానాలకు ఎంతో సంతోషించారు. ఈసారి బీజేపీ పార్లమెంట్ ఎన్నికలలో విజయకేతనం ఎగురవేయడం ఖాయమని ప్రకటించారు. అనంతరం ప్రధాని జహీరాబాద్, అమిత్ షా సిద్దిపేటలో పాల్గొన్నారు. ఈ నెల 5 వతేదీన హెూం మంత్రి అమిత్ షా హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్స్‌లో జరగబోతోంది. ఈ సభ మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజక వర్గం లోని ఎల్బీనగర్, ఉప్పల్, మల్కాజ్ గిరి, మేడ్చల్, కంటోన్మెంట్, కూకట్ పల్లి నియోజక వర్గాలలోని ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనబోతున్నారు. మేమందరం గత రెండు నెలలుగా అంటే 60 రోజులుగా ప్రచారం నిర్వహిస్తున్నాము. ప్రజలందరూ ముక్తకంఠంతో చెప్తున్నారు మూడవసారి ముచ్చటగా మోదీనే ప్రధాని కావాలని కోరుతున్నారు. అబ్‌కీ బార్ చార్ సౌ పార్, ఫిర్ ఏక్ బార్ మోదీ సర్కార్ అంటూ ప్రజలలో నుండి నినాదాలు వస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, ఇతర పార్టీ నాయకులకు వెలకడుతూ లొంగదీసుకోవాలని ప్రయత్నిస్తోంది. అతి తక్కువ కాలంలో ప్రజల విశ్వాసాన్ని కోల్పోయింది కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారు. ప్రతీ మహిళకు 2,500 రూపాయలు ఇస్తామని, చదువుకునే ఆడపిల్లలకు స్కూటీలిస్తామని, వికలాంగులకు, వృద్ధులకు పెన్షన్లు పెంచుతామని ప్రజలను ఆశ పెట్టారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 4 నెలలైనా ఏదీ నెరవేర్చలేదు. ఆడపిల్ల వివాహానికి కళ్యాణ లక్ష్మి పథకం కింద లక్ష రూపాయలతో పాటు, తులం బంగారం ఇస్తానని కూడా చెప్పాడు. అది కూడా ఒక్కరికి కూడా ఇంకా చేరలేదు. రైతులకు 15 వేలు రైతుబంధు ఇస్తామని చెప్పారు. ఇప్పటి వరకూ ఎవ్వరికీ రాలేదు. గతంలో కేసీఆర్ ఇచ్చిన 10 వేల రూపాయలు కూడా ఇవ్వడం లేదు ఈ పథకాలను మరిపించడానికి రిజర్వేషన్ల అంశాన్ని తెరపైకి తీసుకువచ్చారు. బీజేపీ రిజర్వేషన్లను రద్దు చేస్తుందని అబద్దపు ప్రచారాలు చేస్తున్నారు. గతంలో రేవంత్ రెడ్డి మల్కాజ్ గిరి ఎంపీగా ఉన్నాడు కాబట్టి, ఇక్కడ కాంగ్రెస్ పార్టీ ఓటమి పాలయితే తన పరువు ఎక్కడ పోతుందో, తన ముఖ్యమంత్రి పదవి నిలబడుతుందో లేదో అనే బెంగతో ప్రజలను ఆకర్షించడానికి డబ్బులు ఇచ్చే ప్రయత్నం చేస్తున్నాడు. రిజర్వేషన్లు కాంగ్రెస్ పార్టీతో రాలేదు. స్వాతంత్ర్యం రాకముందే సాహు మహరాజ్ కల్పించారు.

# మోసగాళ్ళకు మోసగాడు రేవంత్ రెడ్డి అబద్ధాలు చెప్పి ప్రజలను నమ్మించారు




చేవెళ్ల మేము 3, తెలంగాణ ఉండి ఫోకస్ చేవెళ్ల నియోజకవర్గం లోని మంబాపూర్ గ్రామంలో విస్తృత ప్రచారం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి చేవెళ్ల ఎంపి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కు మద్దతుగా పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామంలో విస్తృత ప్రచారం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి కార్నర్ మీటింగ్లో పాల్గొని మాట్లాడుతూ మోసగాళ్ళకు మోసగాడు రేవంత్ రెడ్డి.. అబద్ధాలు చెప్పి ప్రజలను నమ్మించారు..420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారు.. కాంగ్రెస్ కు ఓటు వేసి కష్టాలు తెచ్చుకున్నారు..ఉన్న కరెంట్ ఇవ్వడం చేత కావడం లేదు. కనీసం తాగునీరు సరఫరా చేయడం లేదు..కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ ఇవ్వడం ఆపేశారు..మహిళకు రూ.2,500, యువతులకు స్కూటీలు ఇస్తా అని ఆశ చూపి మోసం చేశారు.. ఆగస్టు 15న రుణమాఫీ కాకపోతే స్థానిక ఎంఎల్ఏ రాజీనామా చేస్తారా? ఈ ఎన్నికల్లో రైతులు మరోసారి తప్పు చేయద్దు.. కొండాకు ఓటు వేసి వృథా చేసుకోవద్దు. పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా ఈరోజు పెద్దేముల్ మండల పరిధిలోని మంబాపూర్ గ్రామంలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్లో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన పైలెట్ రోహిత్ రెడ్డి గారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జడ్పి వైస్ చైర్మన్ బైండ్ల విజయ్ కుమార్, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజు గౌడ్ కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాన్ని ప్రజలకు వివరించారు.

# బిజెపి పార్టీ కండువా కప్పి ఘనంగా ఆహ్వానించిన ఎంపీ బండి సంజయ్ కుమార్



చిగురుమామిడి మే 3 తెలంగాణ నుండి ఫోకస్ నరేంద్ర మోదీని ప్రధానమంత్రి చెయ్యాలని కరీంనగర్ పార్లమెంటు సభ్యులుగా బండి సంజయ్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని బీజేపీ పార్టీకి అండగా ఉంటామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలము నవాబ్ పేట గ్రామానికి వివిధ పార్టీలకు చెందిన దాదాపు 50మంది నాయకులు బండి సంజయ్ కుమార్ సమక్షంలో ఐలపాక సాగర్ సోషల్ జస్టిస్ ఫర్ హ్యూమన్ రైట్స్ హుస్నాబాద్ నియోజకవర్గ ఛైర్మెన్, మట్టెల బాబూ తాపీ కార్మిక సంఘం అధ్యక్షులు,ఎన్నాం సంతోష్ పద్మశాలి సంఘం అధ్యక్షులు,కంది సంపత్ నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు,బొడ్డు శ్రీనివాస్,వివిధ పార్టీలకు చెందిన గుల్ల స్వామి,నూనె తిరుపతి, మట్టెల పోచయ్య,పిల్లి రాకేష్ తదితరులు బీజేపీ పార్టీలో చీరగా పార్టీ కండువా కప్పి ఘనంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా పార్టీలో చేరుతున్న వారందరికీ బండి సంజయ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం సంజయ్ మాట్లాడుతూ దేశం కోసం,ధర్మం కోసం పని చేసే వారందరికీ భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కార్యకర్తలంతా బిజెపి పార్టీ కోసం అహర్నిశలు కృషి చేయాలని వారిని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఎన్నికల కోఆర్డినేటర్ అమరగని ప్రదీప్ కుమార్, మండల అధ్యక్షులు పైడిపల్లి శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దుర్శెట్టి సంపత్, మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, కిసాన్ మోర్చ మండల అధ్యక్షులు గుల్ల కిష్టయ్య, బూత్ అధ్యక్షులు ఏన్నం సంతోష్, గుల్ల కిష్టయ్య, గుల్ల రాజు, బొల్లి శ్రీకాంత్, పిల్లి రమేష్, కుంభం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారం లో బాగంగా శుక్రవారం



వరంగల్ పశ్చిమ నియోజక వర్గము లో మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యం లో 29,11వ డివిజన్ లలో ఎన్నికల ప్రచారం గడప,గడప కు నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ గారు పాల్గొన్నారు. ఎంపీ అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ గారి కామెంట్స్ అనతి కాలంలో నే విఫలమైన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ గారు చేపట్టిన బస్సు యాత్ర ద్వారా ప్రజల్లో వచ్చే ఆదరణ చూసి ఓర్వలేక కాంగ్రెస్,బీజేపీ పార్టీ లు కుట్ర పన్ని బస్సు యాత్ర ఎన్నికల కమిషన్ కు పిర్యాదు చేసి 48 గంటల పాటు నిషేధింప చేశారు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని కుట్రలు చేసినా తెలంగాణ ప్రజలు చూస్తూ ఊరుకోరు తప్పకుండా ఓటు రూపం లో సరైన గుణ పాఠం చెప్పుతారు మేధావులు,విద్యావంతులు తెలంగాణ వాదులు ఒక్క సారి ఆలోచించండి నిండు మనసు తో నన్ను ఆశీర్వదించి గెలిపించండి నేను వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడుతను కాంగ్రెస్,బీజేపీ పార్టీల కు వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలను ఓటు అడిగే హక్కు లేదు వరంగల్ పార్లమెంట్ లో గెలిచి తల్లి లాంటి పార్టీ నీ మోసం చేసిన పార్టీ ద్రోహులకు బుద్ధి చెప్పి మాజీ ముఖ్య మంత్రి కేసిఆర్ బహుమతి గా ఇద్దము

# సంపూర్ణ అవగాహనతో పోలింగ్ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలి - కలెక్టర్, పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్




రామగిరి, మే -03: సంపూర్ణ అవగాహనతో పోలింగ్ విధులను అధికారులు కట్టుదిట్టంగా నిర్వహించాలని పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ రామగిరిలోని సెంటినరీ కాలనీలో ఉన్న జేఎన్టీయూ కళాశాలలో మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని పోలింగ్ అధికారులకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహించేందుకు పిఓ, ఏపీఓ లు, ఓపిఓ లతో పోలింగ్ బృందం ఏర్పాటు చేసామని, పోలింగ్ బృందం, సంబంధిత సెక్టార్ అధికారులతో కలిపి ఒక వాట్సాప్ గ్రూప్ తయారు చేసుకోవాలని, సెక్టార్ అధికారులు పోలింగ్ బృందాలతో సమన్వయంతో పనిచేసి సజావుగా పోలింగ్ జరిగేలా చూడాలని అన్నారు. మే 13న జరిగే పోలింగ్ ను విజయవంతం చేసేందుకు పోలింగ్ అధికారులు ఎన్నికల కమీషన్ నిబంధనలు, మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, పోలింగ్ అధికారులకు అందించిన హ్యాండ్ బుక్ ను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రెండు, మూడు సార్లు చదవాలని కలెక్టర్ సూచించారు. గతంలో అనేకమార్లు పోలింగ్ విధులు నిర్వహించినప్పటికీ ప్రతి ఎన్నిక ప్రత్యేకంగా ఉంటుందని, కొత్త నిబంధనలు వస్తుంటాయని, అధికారులు ఎవరూ నిర్లక్ష్యం వహించకుండా పోలింగ్ నిర్వహణ పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, పోలింగ్ రోజు పాటించాల్సిన విధులపై రూపొందించిన వీడియోలు అందిస్తామని, వాటిని పూర్తిగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. పోలింగ్ అధికారులు ఉదయం మాక్ పోలింగ్ నిర్వహించాలని, పోలింగ్ ఏజెంట్లు రాని పక్షంలో 15 నిమిషాలు వేచి చూసి తర్వాత వీడియో రికార్డింగ్ తో మాక్ పోలింగ్ నిర్వహించాలని, మాక్ పోలింగ్ ముగిసిన తర్వాత వివిప్యాట్ లో స్లిప్పులను తొలగించాలని, మాక్ పోల్ నిర్వహించిన అనంతరం తప్పనిసరిగా సిఆర్సి చేయాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల కమిషన్ కు సమర్పించాల్సిన నివేదికలను సకాలంలో అందజేయాలని, పోలింగ్ రోజు ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ కేంద్రంలో నమోదవుతున్న పోలింగ్ శాతం వివరాలను అందజేయాలని, పోలింగ్ ముగిసే సమయంలో సంబంధిత నిబంధనలను పాటిస్తూ అవసరమైన రిపోర్టులు అందజేయాలని, పోలింగ్ సమయంలో ఎదురయ్యే ఇబ్బందులను వెంటనే సెక్టార్ అధికారికి సమాచారం అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మంథని ఆర్డీఓ వి. హనుమ నాయక్, తహసిల్దారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కలిసికట్టుగా పనిచేసి అభ్యర్థిని గెలిపించుకుందాం : వర్ధన్నపేట శాసన సభ్యులు కె ఆర్ నాగరాజు



హనుమకొండ మే 3, తెలంగాణ నుండి ఫోకస్ : హన్మకొండ కె ఎల్ ఎం కన్వెన్షన్ లో వర్ధన్నపేట శాసన సభ్యులు కె ఆర్ నాగరాజు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేసే అభ్యర్థిని గెలిపించుకోవాలని కోరారు హాసన్ పర్తి మండల బూత్ కమిటీల సమావేశంలో స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి కలిసి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డా. కడియం కావ్య పాల్గొన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయం. పార్లమెంట్ ఎన్నికల్లో బూత్‌కమిటీ సభ్యులే కీలకం. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి కాంగ్రెస్ కు ఓటు వేయించే బాధ్యతను తీసుకోవాలి. వర్ధన్నపేట అభివృద్ధిని పక్కన బెట్టి భూ కబ్జాల పై దృష్టి పెట్టిన అరూరికి అసెంబ్లీ ఎన్నికలల్లో ప్రజలు బుద్ధి చెప్పారు. చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకే బీజీపీలో చేరిన ఆరూరికి మరోసారి బుద్ధి చెప్పాలి. కేంద్రంలో మళ్లీ బీజేపీ అధికారంలోకి వస్తే మతతత్వం పెరిగిపోతుందని, సామాన్యులు జీవించే పరిస్థితి లేకుండా పోతుంది. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి బుద్ధి చెప్పి, కేంద్రంలో కాంగ్రెస్ ను అధికారంలో తీసుకురావాలి. మీ ఇంటి బిడ్డగా నిండు మనసుతో ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలి. ఎమ్మెల్యే కడియం శ్రీహరి కావ్య మాట్లాడుతూ ఎన్నికలు పూర్తి అవ్వగానే ... శ్రీరాం సాగర్, దేవాదుల కల్వల ద్వారా రెండు పంటలకు సాగు నీరు అందించే బాధ్యత నేను తీసుకుంటా మడికొండ డంపింగ్ యార్డు తరలింపు విషయంలో నాపై దుష్ప్రచారం చేస్తున్నారు. అంత అవగాహన లేకుండా నేను మాట్లాడను. జనవాసాలకు దూరంగా డంపింగ్ యర్డ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటా. రాజ్యాంగాన్ని, రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకోవాలి అంటే కాంగ్రెస్ కు ఓటు వేయాలి. బిజెపి కి తెలంగాణ అంటే గిట్టదు. బిజెపి గత పదేళ్ల లో తెలంగాణకు చేసింది ఏమి లేదు. తెలంగాణ లో బీజేపీ ఎం ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతుంది. విభజన చట్టంలోలోని ఏ ఒక్క హామీని బీజేపీ ప్రభుత్వం నెరవేర్చ లేదు. బీజేపీకి ఓటు వేసి బ్రతుకులను ఆగం చేసుకోవద్దు. బీజేపీ అభ్యర్థి గత పదేళ్లు ఎమ్మెల్యేగా ఉండి మండలానికి ఒక గెస్ట్ హౌస్ కట్టుకున్నాడు. ఈ కార్యక్రమంలో వరంగల్ డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దొమ్మటి సాంబయ్య, పెరుమాండ్ల రామకృష్ణ, స్థానిక కార్పొరేటర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, బూత్ కమిటీ సభ్యులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి నియోజకవర్గం, నూతన కల్ లో భారీ బైక్ ర్యాలీ



తుంగతుర్తి మే 3, తెలంగాణ నుండి ఫోకస్ : తుంగతుర్తి నియోజకవర్గం, నూతన కల్ లో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం,మద్దిరాల మండల ,తుంగతుర్తి మండల కేంద్రంలో ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేసి బిబీఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి శ్రీ క్యామ మల్లేష్ లి గెలుపు కోసం భువనగిరి పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో భాగంగా తుంగతుర్తి మండ పార్టీ కుటుంబ సభ్యులకు పార్లమెంట్ ఎన్నికలపై దిశా నిర్దేశం చేసిన తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డా.గాదరి కిశోర్ కుమార్ గారు, ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్ జెడ్పీచైర్మన్లు గుజ్జ దీపికా యుగంధర్ రావు ఎలిమినేటి సందీప్ రెడ్డి , రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షు.రజాక్రు తదితరులు పాల్గొన్నారు

# తండ్రి కోసం తనయ ఆరాటం -అభ్యర్థి మల్లేష్ ను గెలిపించా లంటూ ఓట్లు అభ్యర్థన



ఇబ్రహీంపట్నం మే 3 తెలంగాణ నుండి ఫోకస్ పార్లమెంట్ ఎన్నికలో భాగంగా తండ్రి క్యామ మల్లేష్ గెలుపే ధ్యేయంగా రోజు రోజూకి తనయ అరోని కృష్ణక్రాంత్ ప్రచారాన్ని హెూరెత్తిస్తున్నారు. పొద్దున లేచింది మొదలు రాత్రి వరకు నియోజకవర్గంలోని గ్రామాల్లో విస్తృత ప్రచారం చేస్తుంది. ఇందులో భాగంగా గురువారం రాత్రి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మలిశెట్టి గూడెం, రామదాసు పల్లి, చింతపల్లి గూడెం గ్రామాల్లో విస్తృత ప్రచార కార్యక్రమం చేపట్టారు..ముఖ్యంగా యువత ఓట్లను ఆకర్షించడమే లక్ష్యంగా దూసుకెళ్తున్నారు. వృద్ధులు, చిన్నారులు, చిన్ననాటి స్నేహితులు, వారి కుటుంబ సభ్యులను స్వయంగా కలుస్తున్నారు. ఆప్యాయంగా పలకరిస్తూ, బాగోగులు తెలుసు కుంటున్నారు..ముఖ్యంగా యువతను కలుస్తూ.. బీఆర్ఎస్ సర్కారు రావాల్సిన ఆవశ్యకతను వివరిస్తూ.. ఓట్లు అభ్యర్థించారు.తెలంగాణ రాక ముందు, వచ్చిన తర్వాత జరిగిన అభివృద్ధిని, ప్రజల జీవితాల్లో మార్పులను గమనించాలని కోరారు. మళ్లీ కారు గుర్తుకు ఓటేసి ఆదరించాలని, తమ తండ్రి క్యామ మల్లేష్ ను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అల్వాల వెంకట్ రెడ్డి, రైతు బందు ఇబ్రహీంపట్నం కోఆర్డినేటర్ మొద్దు అంజి రెడ్డి, సీనియర్ నాయకులు మొద్దు వెంకట్ రెడ్డి, ఆదిభట్ల మున్సిపల్ కౌన్సిలర్ కంతి సంధ్య దయాకర్, సీనియర్ నాయకులు విరారెడ్డి, ఆదిభట్ల మున్సిపల్ 3వ వార్డ్ అధ్యక్షులు నరేష్, మాజీ సర్పంచ్ మలేష్, 15వార్డ్ అధ్యక్షులు క్యామా మహేష్, 16వ వార్డ్ మాజీ అధ్యక్షులు కబలపల్లి సురేందర్, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by B. Narsingh, Printed at Vijetha Graphics & Offset Printers, H.No. 19-6-109, Godavarkhani,Karimnagar, Telangana State.
Published at H.No. 15-4-76/4, Jawaharnagar, Godavarikhani, Karimnagar, Telangana State,. Editor B. Narsingh, Email : kranthi995@gmail.com, tnfocus5@gmail.com
Website : telangananundifocus.com Cell : 7995282199, 9959954795.